శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు నగరానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాక

**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రీశ్వరి మొదటసారిగా బీజేపీ అధ్యక్షురాలుగా నెల్లూరు నగరానికి గురువారం సాయంత్రం రోడ్డు మార్గంలో చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న నేషనల్ హైవేకి 7గంటలకు చేరుకుంటారు. ఆమె తొలిసారిగా నగరానికి విచ్చేస్తున్న తరుణంలో పురంద్రీశ్వరికి స్వాగతం పలికేందుకు నూతనంగా జిల్లా అధ్యక్షుడైన శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి భారీ సన్నాహాలు ఏర్పాట్లు చేస్తున్నారు. పురంద్రీశ్వరికి గురువారం నగరంలోని డిఆర్‌ఉత్తమ్ విడిది ఏర్పాట్లు చేసినట్లు వంశీధర్‌రెడ్డి తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి నుంచి ర్యాలీ సాదరంగా రాత్రి 8గంటలకు డిఆర్ ఉత్తమ్‌కు చేరుకుంటుంది. 17 శుక్రవారం ఉదయం నగరంలోని కళ్యాణి ఫిలిమ్స్ కార్యాలయం ఎదుట ఉన్న రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి నివాసంలో 8గంటలకు అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌ని సందర్శిస్తారన్నారు. 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నగరంలోని కస్తూరి గార్డెన్స్‌లో కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారు. 2గంటల నుంచి 5గంటల వరకు జిల్లా కార్యవర్గ సమావేశం పాల్గొంటారని వంశీధర్‌రెడ్డి వెల్లడించారు.

## వైసీపీ కక్ష సాధింపే బీటెక్ రవి అరెస్టు

**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ కక్ష సాధింపు చర్యల్లో భాగమే బీటెక్ రవి అరెస్టుకు కారణమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందుల్లో టీడీపీ బలపడటం, తనపై ప్రజా వ్యతిరేకత పెరగడాన్ని చూసి ఓర్వలేకే అక్రమ కేసులను బనాయిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆయన ఆరోపించారు. పోలీసులు అరెస్టు చేస్తున్నారో, కిడ్నాప్ చేస్తున్నారో అర్థం కాని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. సొంత నియోజకవర్గంలో రవి టీడీపీకి పార్టీ బలోపేతానికి వైసీపీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతున్నాడనే ఆలోచనతో ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. అరెస్ట్ చేశారా, కిడ్నాప్ చేశారో తెలియక రవి కుటుంబసభ్యులు ఆందోళనకు గురై ఎస్పీ, డిఎస్పీలకు ఫోన్‌లు చేస్తే వారి నుండి ఎలా స్పందన లేకపోవడం బాధకరమన్నారు. గతంలో రవిపై బెయిల్‌బుల్ కేసుని నాన్‌బెయిల్‌బుల్ కేసుగా మార్చడం వెనుక ఎవరి ప్రోద్భలం ఉందో పోలీసులు బహిర్గతం చేయాలన్నారు. టీడీపీ కార్యక్రమాలకు వెళ్ళకుండా అడ్డుకోవడం, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం, వాటిని నాన్‌బెయిల్‌బుల్‌గా మార్చి అరెస్టులు చేయడం పోలీసులకు నిత్యకృత్యంగా మారిపోయిందన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నాడని బీద విమర్శించాడు. తక్షణమే పోలీసులు నాన్‌బెయిల్‌బుల్ కేసును ఎత్తివేయాలని రవిచంద్ర డిమాండ్ చేశారు.

## పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ ఖాదర్‌వలీ



**ముత్తుకూరు, నవంబర్15, ప్రభాతవార్త** ప్రతి బుధవారం, శనివారాల్లో నిర్వహించే వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా ల్యాప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఖాదర్‌వలీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన లక్ష్యాలు, అమలు తీరును పరిశీలించారు. పిహెచ్‌సి పరిధిలో ఉన్న ల్యాప్రోసి కేసులు వారికి ఇస్తున్న వైద్యం, టిబి కేసులు వారికి ఇస్తున్న కేటగిరీ మందులు, ఎయిడ్స్ రోగుల ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. చైతన్యరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్, ఫార్మసీలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల నిర్వహణను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా టిబి కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, ఫిజియోతెరఫిస్ట్ నరసింహులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కోసం వ్యవసాయ సమీక్ష



**మర్రిపాడు, నవంబర్15, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం ఈసంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని భవిష్యత్తులో ఇలాంటివి జరిగిన రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేసేందుకు వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారితో డిసెంబరు 9న వ్యవసాయ సమీక్ష నిర్వహిస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెరడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మంమడలం భీమవరం సచివాలయం పరిధిలోని పొంగూరు కండ్రిక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని వెంకయ్యస్వామమి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రనతిఇ గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే విక్రమ్‌ఱెడ్డి ముఖ్యమంత్రి జగనో ్మన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులుల తెలిపిన పలు సమస్యలనలు అధికారుల దృష్టికిఇ తీసుకెళ్ళి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలుల స్వీకరించిన ప్పటి నుండి పేద ప్రజల సంక్షేమంకోసం అభివృద్ధి పథకాలను అందించారన్నారు. చిన్న చిన్న కారణాలతో అనర్హులుగా ఉన్న వారిని సైతం జజగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులను చేసి వారికి సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. ప్రధానంగా రైతు భరోసా అందజేయడంతో భూముల విషయమై రైతులలంతా తమ రరెవెన్యూయ సమస్యలను పరిష్కరించేందుకు వచ్చారని, దీంతో జిజల్లా కలెక్టర్‌ను కలసి రెవెన్యూ సమస్యల పరిరష్కారంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే 30వేల నోషనల్ ఖాతాలుల, 8వేల సాదా బైనామా కేసులుల, 23ఎకరాల చుక్కల భూముల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ప్రతి సచిఇవాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 20లక్షల రూపాయల నిధులు లమంజూఊరయ్యాయని అదనం గా మరో 20లక్షలు నిధులు మంజూరుకు సిఎం దృష్టికి తీసుకెళ్ళామన్నారు. అభివృది ఇథ పనుల్లో భాగంగా గ్రామాల్లో అవసరమైన సిసిరోడు ్ల, సైడ్ డ్రెయిన్‌లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మిగిలిన పనులు కూడా పూర్తిచేస్తామన్నారు. డిసెంబర్ 9నుండి నిర్వహించే వ్యయసాయ సమీక్షలో వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారిని పిలిచి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేసేలా చర్యలుల తీసుకోనున్నా మన్నారు. ప్రతి సంవత్ససరం వ్యవసాయ సమీక్షల ద్వారా వారు అందజేసిన సలహాలు, , అభివృద్ధి గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 90శాతం రైతులున్నందున ఇలలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఆత్మకూరు యువత కోసం వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కలిల్పంచే విధంగా చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ సమీక్షకు రైతులకలు ఆహ్వానం పంపనున్నట్లు తెలిపారు.

## కాపు సంక్షేమసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొణిదల సందీప్ నియామకం



**నెల్లూరు, నవంబరు15 ప్రభాతవార్త-విద్య** కాపు సంక్షేమసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కావలి కి చెందిన కొణిదల సందీప్ ఎంపికైయ్యారు. ఈ మేరకు నియామకాన్ని ఆమోదపరుస్తు సేన జిల్లా అధ్యక్షులు సుధామాధవ్ నియామక పత్రాన్ని జనసేన నగర కార్యాలయంలో బుధవారం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సేన జిల్లా అధ్యక్షులు సుధామాధవ్ మాట్లాడుతు తమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు కొణిదల సందీప్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయటం జరిగిందన్నారు. గునుకుల మాట్లాడుతు యువత సేన బలోపేతంలో భాగం కావాలన్నారు. సందీప్ ఆధ్వర్యంలో సేన మరింత బలోపేతం అయిందన్నటంలో సందేహం లేదన్నారు. జనసేన పార్టీలో కూడా కాపు సంక్షేమ సేన కీలక భూమిక పోషిస్తుందని అనటంలో సందేహం లేదన్నారు. సందీప్ మాట్లాడుతు జనసేన పార్టీకి మద్దతుగా నిలుస్తూ రానున్న రోజుల్లో యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగం అవకాశాలపై అవగాహలను నిర్వహించనున్నామన్నారు. పెద్దలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సేన బలోపేతానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమశాఖ కావలి అధ్యక్షులు సాదుశ్రీధర్, నాయకులు వెంగలశెట్టి కళ్యాణి , పొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎవరూ చేపటవేటకు వెళ్లొద్దు

**ముత్తుకూరు, నవంబర్15, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణ కేంద్రం, అమరావతి వారి సమాచారం మేరకు అల్పపీడన ప్రాంతం ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను అనుకుని ఉందని, ప్రభావంతో నవంబర్ 15,16వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉండవచ్చునని తెలిపారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లోని ప్రజలు, మత్స్యకారులు తీరం వెంబడి, వెలుపల చేపలు వేటకు వెళ్లవద్దని , వాతావరణ కేంద్రం ద్వారా సమయానుకూలంగా సచామారం అందిస్తామని తెలిపారు.

# ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై సమావేశం



**నెల్లూరు అర్బన్, నవంబర్15, ప్రభాతవార్త** బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిశంబర్ 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిశంబర్ 26వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సంక్షిప్త సవరణ జాబితా ప్రక్రియ అత్యంత పారదర్శకతతో కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 4,5వ తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్‌ను స్వీకరించడం జరిగిందని, అలాగే డిశంబర్ 2,3 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈవీఎంల తొలిదశ తనిఖీ ప్రక్రియ కూడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయడం జరిగిందని, ఈ ప్రక్రియకు సహకరించిన అన్నీ రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్‌లెవల్ ఏజెంట్స్‌ను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్ల నమోదైవుండాలనే లక్ష్యంతో భారత ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు వారం వారం వివిధ పార్టీలతో సమావేశాలు నిర్వహించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, వైఎస్ఆర్పి ప్రతినిధులు వెంకట శేషయ్య, టిడిపి ప్రతినిధులు చేజర్ల భువనేశ్వర ప్రసాద్, బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, బి.ఎస్.పి. ప్రతినిధులు శ్రీరాంతదితరులు పాల్గొన్నారు

## చింతలదేవి ప్రాజెక్టులో ఏదో జరుగుతుంది - ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా



**కోవూరు, నవంబరు 15 ప్రభాతవార్త :** భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఏకైకంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలంలో ఏర్పాటు చేసిన చింతలదేవి కామధేను ప్రాజెక్టులో ఏదో జరుగుతుందని, ఈ విషయమై అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి సంబంధిత శాఖ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి పెడతానని ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ సమావేశంలో కామధేను ప్రాజెక్టుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కామధేను ప్రాజెక్టులో పశువులకు సరైన మేత లేదని, ఎరువులు కూడా ఇష్టప్రకారం అమ్మేస్తున్నారని, సమావేశంలో ఉన్న డైరెక్టర్లు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇటీవలే తాను ఏపీఎల్‌డీఏ చైర్మన్‌గా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో బాధ్యతలు స్వీకరించానని, అనంతరం తాను ఆ ప్రాజెక్టును పరిశీలించిన సందర్భంలో రాత్రి వేళల్లో 3 లక్షలకు పైగా విలువ చేసే ఎరువును ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకాలు చేపట్టారని తన దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో బర్రెలు, పొట్టేళ్లు కూడా తరలిస్తున్నారన్నారు. దీనికి సంబంధించి ఇటీవల మీడియాలో కూడా పలు కథనాలు కూడా వచ్చాయన్నారు. దీనికి సంబంధించిన విషయాన్ని ఏపీఎల్‌డీఏ సీఈవో దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఇందుకు ఆయన స్పందించిన సంబంధిత అధికారులకు మెమోలు కూడా జారీ చేశారన్నారు. ఇటీవల తాను ప్రాజెక్టుకు వెళ్లినప్పుడు బీజేపీ నేతలు కూడా చింతలదేవిలో జరుగుతున్న పలు అక్రమాలను లిఖితపూర్వకంగా తమకు వినతిపత్రం అందజేశారన్నారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒక ప్రత్యేక కమిటీ వేసి దీనిపై వాస్తవాలు వెలికి తీసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా ఈ చింతలదేవి కామధేను ప్రాజెక్టులో నీటి సమస్య ఎక్కువగా ఉందని, పశువులకు దాణా కూడా సరిగా లేదన్నారు. ఇటీవల తాను చెన్నూరు నుంచి 50 టన్నుల గడ్డిని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నానన్నారు. 2600 ఎకరాల విస్తీర్ణం గల ఈ ప్రాజెక్టు ప్రాంతంలో ఓ కుంటను ఏర్పాటు చేయాలని, తాను స్వయంగా ఒక క్రొక్లెయిన్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తే అధికారులు నామమాత్రంగా పనులు చేశారే తప్ప సక్రమంగా పనులు చేయలేదన్నారు. రానున్న నెలలో జరుగుతున్న ఏపీఎల్‌డీఏ ఈసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారం, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని, అటువంటి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఏపీఎల్‌డీఏను రాష్ట్రంలోనే అగ్ర గామిగా చేయాలన్నదే తన ఆశయమన్నారు. ఈ చింతలదేవి ప్రాజెక్టుకు 94 కోట్లు అభివృద్ధికి అవసర మని అంచనాలు తయారు చేయడం కూడా జరిగిందన్నారు. ఏపీఎల్‌డీఏకు కేంద్రం నుంచి 299 కోట్లు రావాల్సి ఉందని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ద్వారా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఏపీఎల్‌డీఏ ద్వారా 26 జిల్లాలో సెమన్‌ను విక్రయించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, సీఈవో డాక్టర్ సోమయ్య, ఎండీ డాక్టర్ కృష్ణమోహన్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతుల కోసం ఆదాని ఫౌండేషన్ కృషి

**ముత్తుకూరు, నవంబర్15, ప్రభాతవార్త** ఆదానీ ఫౌండేషన్, ఆదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ కృష్ణపట్నం ముత్తుకూరు పాఠశాలలో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. బుధవారం ఉదయం జడ్పి హైస్కూల్లో డెవలప్మెంట్ నీడ్ అసిసెమెంట్, ప్లానింగ్ కోసం హెచ్‌ఎమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తో పోర్టులో సమావేశం నిర్వహించడం జరిగింది. పాఠశాలకు అవసరమైన అన్ని మౌళిక వసతులతోపాటు పాఠశాల అభివృద్ధికి సహాయా సహకారాలు అందించేందుకు తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

పాఠశాలలోని సమస్యలపై ఉపాధ్యాయుల, తల్లిదండ్రులు చర్చించి వాటిపై సమగ్ర నివేదను తయారుచేసి పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులుతో పాటు కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్, జిఎం కె మృత్యుంజయ్ రామ్, డాక్టర్ సిహెచ్ రమేష్‌బాబు, టి. అరుణ్, తదితరులు పాల్గొన్నారు.




# బొగ్గును తరలిస్తున్న లారీ దగ్ధం



**వరికుంటపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త :** బొగ్గును తరలిస్తున్న లారీ దగ్ధమైన సంఘటన మండలంలోని జడదేవి గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఉదయగిరి సిఐ వేల్పుల గిరిబాబు తెలిపిన వివరాల మేరకు 565 వ జాతీయ రహదారి పై బొగ్గు లోడు తో దుత్తలూరు నుండి ఏలూరు కు వెళ్తున్న లారీ లో ఒక్కసారి గా మంటలు చెలరెగడంతో భయందోళనలకు గురైన లారీ డ్రైవర్ వాహనాన్ని రోడ్డు సైడు ను నిలిపివేశారనీ, మంటలు వ్యాప్తి చెందడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురైయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జామ్ కావడంతో సిఐ గిరిబాబు, ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి లు అక్కడి చేరుకొని, ట్రాఫిక్ ను క్రమబద్ధికరించారు. అలాగే లారీ లో మంటలు అధికమవడంతో ఉదయగిరి, వింజమూరు నుండి ఫైరింజన్లు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా కష్టపడ్డారు. ఘటనపై విచారణ జరుపుతామనీ సిఐ గిరిబాబు తెలిపారు. దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో ఈ బొగ్గు బట్టీలు అనేకం అనుమతులు లేకుండానే నడుస్తున్నాయనీ, అధికారులు మాత్రం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడే తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు తప్ప ,ప్రజలు ఇబ్బందులు పడుతున్న తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. అనుమతులు లేని బొగ్గు బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆయా మండలాల ప్రజలు కొరుతున్నారు.

## బోగోలు సముద్ర తీరంలో తమిళనాడు బోట్లు

**బిట్రగుంట, నవంబరు 15 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తీరంలో అలల తీవ్రత పెరగడంతో తమిళనాడుకు చెందిన 16 బోట్లు జువ్వలదిన్నె చిప్పలేరు వద్ద షిపింగ్ హార్బర్ వద్దకు వచ్చాయి. వాతావరణంలో మార్పులతో సముద్రంలో ఆటుపోట్లు పెరగడంతో ముందస్తుగా ఈ బోట్లు అక్కడికి వచ్చి నిలిచిపోయాయి. కాగా బంగాళాఖాతంతో ఏర్పడిన అల్పపీడన ద్రోణి దృష్ట్యా మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఎన్‌ఆర్‌సి భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్



**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారుల సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ భవన నిర్మాణాన్ని కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. బుధవారం దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో నిర్మాణంలో భవనాన్ని అన్ని వసతులతో త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జీజీహెచ్‌లోని కంటి విభాగం భవనాన్ని ఆధునీకరించి ఎన్‌ఆర్‌సి భవనంగా వినియోగంలోకి తీసుకొస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలల నుంచి 5ఏళ్ళ వయస్సు మధ్యలో బరువు తక్కువగా పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల సంరక్షణ కోసం రూ. 30లక్షలతో ఎన్‌ఆర్‌సి కేంద్రాన్ని ఈ భవనంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని మౌళిక వసతులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని, మెడికల్ ఎక్విప్‌మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భవనం అంతా పెంయింటింగ్ వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే రూ.23కోట్ల అంచనా వ్యయంతో ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ని పరిశీలించిన కలెక్టర్ దాని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌నాయుడు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ సుధాకర్, డిఈ సాంబశివరావు, నోడల్ ఆఫీసర్ శివరాముడు, హెచ్‌ఓడి సర్దార్‌సుల్తానా, డాక్టర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే



**బిట్రగుంట, నవంబరు 15 ప్రభాతవార్త** రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలు ముఖ్యమంత్రి పీఠం ఎక్కించేందుకు సిద్ధంగా వున్నారని మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు యాదవ్ చెప్పారు. బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్ 3 సచివాలయంలో బుధవారం జరిగిన ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిట్ 3 సచివాలయంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వివిధ అభివృద్ధి కింద 21 కోట్ల 51 లక్షల 72 వేల రూపాయలతో డ్రైన్లు, సచివాలయ బిల్డింగ్, రైతు భరోసా కేంద్రం, నాడు-నేడు పనులు జరిగాయన్నారు. అంతకుముందు సచివాలయ పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు,ఎపి నీడ్స్ జగన్ నోడల్ అధికారి ఎస్.కె.మహబూబ్‌బాషా, బోగోలు ఉపసర్పంచ్ మునగాల జనార్ధన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యానాయుడు, వైసిపి యువత మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే



**మర్రిపాడు,నవంబర్15,ప్రభాతవార్త** : మండలంలోని అల్లంపాడు సచివాలయ పరిధిలలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనేఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈమేరకు సచివావలయలంలో డిస్‌ప్లేల ఏర్పాటు చేసి జగనన్న చేస్తున్న మంచి కార్యక్రమాలను, పథకాల రూపంలో లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిన నగదు వివరాలను ఇఒపిఆర్డి మస్తాన్‌ఖాన్ వివరించారు. ఈసందర్భంగా ఎంపిపి గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్థానిక శాసనసభ్యులు మేకపాటి వ ఇక్రమ్‌రెడ్డి 13కోట్ల రూపాయలను కేవలం అల్లంపాడు సచివాలయ పరిధిలలో వివిధ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలలం ముస్లిం సోదరులకు 23వేల176కోట్ల రూపాయలను అందించారన్నారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు , సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి, ఉపసర్పంచ్ వెంగళరెడ్డి, మండల యువ నాయకుడు చంద్రా నారాయణస్వామి, గంగినేని విజయ్‌కుమార్, కత్తి పద్మారావ్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు , వాలంటీర్లు, లబ్ధిదారులు, స్థానిక వైసిపి నాయకులు ,కార ్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురస్కారాలు




**అనుమసముద్రంపేట, నవంబర్15,ప్రభాతవార్త** : ఏఎస్‌పేట మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ , రాష్ట్ర , జిల్లాస్థాయి ఆటల పోటీల్లో వివిధ రంగాల్లో ప్రతిభకనపరచిన విద్యార్థులకు హెడ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అనుమసముద్రంలోని హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు సొంత నిధులతో విద్యార్థులకు ప్రతిభా పురసస్కారాలు, అవార్డులు అందజేశారు. దివంగతగ వెలగపాటి శివరామయ్య -చెన్నమ్మ జ్ఞాపకార్థంగా జాతీయ, రాష్ట్ర, జిల్లాల లస్థాయిలో ఆటల పోటీలు, డ్రాయియంగ్ వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను శాలువాలు కప్పి సంస్థ సర్టిఫికేట్లను , బహుమతులను అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా ఎంఇఒ-2 డి.సాయిప్రసాద్ పాఠశాల కు చెందిన ప్రధానోపాధ్యాయులను శాలువాలు కప్పి పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంఇఒ , ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమని సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లులను కొనియాడారు. మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ మండలంలోల ఎన్నో స్వచ్ఛందసంస్థలు ఉన్నా హెడ్స్ సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉండి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం హర్షణీయమన్నారు. ఇంకా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఠాగూర్ కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి, కావలి యడవల్లి , ఏఎస్‌పేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఒ.వెంకటేశ్వరరావ్, శ్రీధర్, రిటైర్డ్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు వి.రత్నం, కెజిబివి ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు రఫి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో రెండవరోజు పుస్తక ప్రదర్శన



**చేజర్ల, నవంబర్15, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన చేజర్లలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు బుధవారం విద్యార్థులు, గ్రామస్తులు పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ఈసందర్భంగా పుస్తక పంసనం, స్వాతంత్ర్య సమరయోధుల జీవితచరిత్రలు, ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాలు-దుష్ప్రభావం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి పి.కల్పన, పువ్వాడ శ్రీనివాసరావ్, దేవత సుబ్బారావ్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఉచిత వైద్యసేవలు



**సీతారామపురం నవంబర్ 15 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ టిడిపినాయకులు కాకర్ల సురేష్ ఏర్పా టు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజలకోసం ఎన్‌టిఆర్ సంజీవిని ఆరో గ్య రథంద్వారా ఉచిత వైద్యసేవలు, ఉచిత మందులు పంపిణి చేస్తున్న విషయం విదితమే అందులో భాగంగా 176వ రోజు అయిన బుధవా రం సంజీవిని ఆరోగ్యం రథం ద్వారా సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయితీ కార ్యలయంలో వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు పంపిణితో కూడిన వైద్య సేవలు అందిం చడం జరిగింది.121 మంది గ్రామస్తులకు డాక్టర్లు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 93 మంది కంటి చూపు సమస్యలకు పరిక్షలు నిర్వ హించారు.మొత్తం 214 మంది చికిత్స తీసుకున్నారు. వీరందరికి ఉచి తంగా మందుల పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్దానిక టిడిపినాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,ట్రస్టు కో ఆర్డినేటర్ సుమన్, తిరపతయ్య, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రైతులు వర్షాధార పంటలు సాగు చేసుకోవాలి

**రాపూరు, నవంబరు15ప్రభాతవార్త** మండలంలోని రైతులు తగినంత వర్షపాతం నమోదు అయ్యేంత వరకు వరిసాగు చేసుకునేందుకురైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం వున్నందున ముందస్తుగా ప్రత్యామ్నాయంగా వర్షాభావ పంటలను సాగుచేసుకోవాలని రాపూరు మండల వ్యవసాయాధికారి సోమసుందర్ బుదవారం ఒక ప్రకటనలో కోరారు.పెసర,నువ్వుపంటల సాగుకు వాతావరణం అనుకూలంగా వున్నందున రైతులు ఈ పంటలను సాగు చేసుకోవాలని ఆయన తెలిపారు.సోమశిల జలాశయంలో నీరు తక్కువగా వున్నందున వరి నాట్లు వేసుకోని నీటి కోసం ఇబ్బందుల పడవద్దన్నారు.పెసర,నువ్వుడిసంబర్ చివరి వారం వరకు విత్తనాలు విత్తుకునేందుకు అవకాశం వుందన్నారు. మెట్ట పోలాల్లో ఈ నెల నవంబర్,డిసంబర్ వరకు నువ్వు,ఉలవ పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం వున్నందున వర్షాభావ నేపథ్యంలో రైతులు మెట్ట పంటలు సాగు చేసుకోని లబ్ధి పోందాలని కోరారు.

## శ్రీ మహావిష్ణువు,శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

**రాపూరు, నవంబరు15ప్రభాతవార్త** మండలకేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా రెండవ రోజైన బుదవారం అయ్యప్ప స్వాములకు,గోవిందస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అయ్యప్ప స్వామి వారి మూలమూర్తికి పాలు,పెరుగు,నెయ్యి,తేనే,పంచదారలతో అభిషేకం నిర్వహించి స్వామి శ్రీ మహాగణపతి హోమం ఆలయ అర్చక స్వామి రామూ స్వామి ఆధ్వర్వంలో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు మాలదరించిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంతో శబరిమలై యాత్రకుబయలుదేరి వెల్లారు. మద్యాహ్నం రాపూరు కాపువీధికి చెందిన దందోలు బాలకృష్ణా రెడ్డి, సుభాషిణమ్మ వారికుటుంభసభ్యులు స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి శ్రీ మహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబం వద్ద పూజలు నిర్వహించి అకాశ దీపం వెలిగించారు. అనంతరం స్వాములకు రాత్రి బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగా మద్దెలమడుగుకు చెందిన హరీ స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు,భక్తులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే ఆనంను కలసిని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు

**రాపూరు,నవంబరు15ప్రభాతవార్త** వెంకటగిరి ఏమ్మెల్యే,ఉమ్మడి రాష్ట మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్ బుదవారం మర్యాదపూర్వకంగా కలిసారు. నెల్లూరులోని ఆనం నివాసానికి వెల్లిన ముక్తియార్ ఆనంకు పూలబోకే ఆందజేసి శాలువాకప్పి సత్కరించారు. అనంతరం మండలానికిసంబందించిన తాజా రాజకీయాలపై కాసేపు చర్చించారు.ఈయన వెంట మైనారిటి నాయకులు ఫైరోజ్ తదితరులున్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన



**విడవలూరు, నవంబర్15,ప్రభాతవార్త** 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన,మాదకద్రవ్యాల,పుస్తక పఠన ప్రాముఖ్యత గురించి గ్రాంధాలయ లైబ్రేరియన్ టి.నిరూప విద్యార్థులకు బుధవారం వివరించడం జరిగింది.అదే విధంగా పుస్తక ప్రదర్శనలో పిల్లలు తమ తమ క్లాసుల్లో వచ్చే పుస్తకాలే కాకుండా లైబ్రెరీలో ఉండే పుస్తకాలు కూడా తిలకించాలని వాటి గురించి తెలుసుకోవడం సలహాలు,సూచనలు ఇచ్చారు.ప్రతి విదార్థినీ విద్యార్థులు లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదివితే ఉన్నత స్థాయికి వెళతారని తెలిపారు.అనంతరం ప్రైవేటు డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ గ్రంధాలయంలో పుస్తకాలు చదవడం వలన మంచి జ్ఞానోదయం కలుగుతుంది.చదువుతోపాటు ఆరోగ్యం కూడా చక్కగా కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ లైబ్రేరియన్ వాణి,ఎన్జీవో శేఖర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార బోర్డుతో ప్రజలకు తంటాలు



**విడవలూరు,నవంబర్15,ప్రభాతవార్త** మండల ప్రజలు పలు సమస్యలపై ప్రతినిత్యం తహశీల్దార్ కార్యాలయంకు వస్తుంటారు అయితే కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా నియమింపబడిన పౌరసమాచార అధికారులు బోర్డులో డివిజన్ పేర్లు,ఫోన్ నెంబర్లు మార్చకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత నాలుగు రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేసి 38మండలాలుగా విభజించారు. అయితే విడవలూరు, కొడవలూరు వీటితో పాటు 8మండలాలు కలిసి కావలి డివిజన్‌గా ఏర్పాటు చేస్తే విడవలూరు తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం ఇప్పటివరకు నెల్లూరు డివిజన్‌గా బోర్డు,సుబ్రహ్మణేశ్వర ఆర్డీవో పేర్లు ఉండటం గమన్హారం. ప్రస్తుతం డివిజన్ కావలి అయినటప్పటికి కూడా ఇప్పటివరకు మండల అధికారులు ఎందుకు బోర్డు వాటిలో పేర్లు ఎందుకు మార్చడంలేదని పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో అభివృద్ధి



**విడవలూరు, నవంబర్15,ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదేశపెట్టిన పథకాల గురించి ముందుగా మండలవైకాపా నాయకులు,కార్యకర్తలు,వాలంటీర్లు,గృహసారధులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఫ్లకార్డులను,బోర్డును బుధవారం చౌకచర్ల గ్రామంలో ఆవిష్కరించారు.అనంతరం అధికారులు వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ కోటంరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ కోటి 70లక్షలతో సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి వాలంటీర్లు,గృహసారధులు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,నవరత్నాలు,ఇతర పథకాలు గురించి తెలియజేయాలని ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ అంటే ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకునివచ్చి పక్క రాష్ట్రాలు సైతం మన రాష్ట్రంవైపు చూసేలా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అంతకుముందు దివంగతనేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్‌రెడ్డి,పాశం శ్రీహరిరెడ్డి,వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు,సర్పంచ్ వినోద్,కొమిరెడ్డి మురళిరెడ్డి,ఈఓపిఆర్‌డి నారాయణ శాస్త్రి,పంచాయతీ కార్యదర్శి శ్రీలత,వీఆర్వో నలబోతు శ్రీనివాసులు,వీఆర్ఎ మండల అధ్యక్షులు రావూరు శ్రీనివాసులు,వాలంటీర్లు, గృహసారధులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**వింజమూరు, నవంబర్15, ప్రభాతవార్త** : వింజమూరులోని శ్రీనేతాజీ డిగ్రీ కళాశా లలో వయోజనులైన విద్యార్థిని, విద్యా ర్థులకు ఓటు ఆవశ్యకతపై తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ను నిర్వహించారు. వయోజనులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు చైతన్యం తెచ్చేందుకు ఎన్నికల కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విరివిగా అవగా హనా సదస్సులు నిర్వహిస్తున్నామని తహ సిల్దార్ తెలిపారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్, నేతాజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కె.వి.రత్నం, గురజాల గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం ప్రాణాలకు ముప్పు



**వింజమూరు, నవంబర్15, ప్రభాతవార్త** : వింజమూరులో స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలపై అవగాహన, పుస్తక పఠనంపై అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను గ్రంథాలయాధికారి జె.కొండయ్య విద్యార్థులకు వివరించారు. బీడి, సిగరెట్, మద్యం, గంజాయి వలన కలిగే అనర్థాలను తెలిపారు. విద్యార్థి దశలో లైబ్రరీని సందర్శించి విజ్ఞానాన్ని పొందాలన్నారు . గ్రంథాలయాన్ని విజ్ఞాన కేంద్రంగా వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తోపుగుంటలో వైఎపి నీడ్స్ జగనన్న



**కలువాయి నవంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని తోపుగుంట సచివాలయం పరిధిలో అగ్రహారం బాలాజిరావుపేట,గ్రామాలలో ఆంధ్రప్రదేశ్‌కి మళ్లి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని కలువాయి జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి జెసిఎస్ మండల కన్వీనర్ యజ్ఞపవన్‌లు నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమపథకాల బోర్డును ఈ సందర్భంగా ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమపథకాల ద్వారా ప్రజల ఆర్దిక స్దితి గతులకు శ్రీకారం చుట్టిన గొప్పనాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి పేర్కున్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో వైసిపి జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు సచివాలయం సిబ్బంది,వాలింట రీలు ,లబ్దిదారులు పొందిన సంక్షేమపథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేసి ప్రభుత్వం నుండి పొందిన లబ్దిని వారికి వివరించారు. ఈకార్య క్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ నాపానిఖిల్, ఎంపిటిసి నాపా పెం చలప్రసాద్, నాయకులు ఎస్ రాఘవేంద్ర, ఎంపి చంద్రబాబు, వెంకటేశ్వర్లు,ఎం .రమేష్, ఎస్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## భూ రీసర్వేతో సమస్యలు పరిష్కారం



**సీతారామపురం నవంబర్ 15 ప్రభాతవార్త** భూ రీసర్వేలో ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దారు ఎం.వి.కె సుధాకర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని నెమళ్ల దిన్నె రెవిన్యూ పరిధిలో భూ రీసర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు భూసమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచిం చారు.అ నంతరం సింగారెడ్డిపల్లి,నెమళ్ల దిన్నె, సచివాలయాలన్ని ఆకస్మికంగా తనీఖీ చేసి రికార్డులు పరిశీలిం చారు.సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.సర్వేయర్,రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## దళిత, గిరిజనులకు భూ పంపిణీ చేయాలి




**కావలి, నవంబరు 15 ప్రభాతవార్త** దళిత, గిరిజనులకు భూ పంపిణీ చేయాలని, సిద్ధారెడ్డిపాలెం గిరిజనులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో బుధవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. దగదర్తి మండలంలోని సిద్ధారెడ్డిపాలెం గిరిజన తండాలో రెడ్డి కులస్తులు గ్రామంలో వున్న పాఠశాల స్థలం 8 ఎకరాలు ఆక్రమించారన్నారు. ఇప్పుడు 72 సెంట్లు మాత్రమే వుందన్నారు. ఈ భూముల విషయంపై ఆక్రమణ సమస్య వుందని తెలిపారు. మొన్న జరిగిన సంఘటన ఆసరగా చేసుకుని ఏడు మందిపై సెక్షన్ ఐపిసి కింద కేసు పెట్టి జైలుకు పంపించారన్నారు. అవతల పక్క వారిపై కూడా కేసులు వున్నాయని అయితే వారిలో ప్రథమ ముద్దాయిని అరెస్ట్ చేయలేదన్నారు. ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపించి నిందితులు ఎవరో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి ప్రాణ రక్షణ లేకుండా పోతుందని తెలిపారు. ప్రతి నిత్యం వారితో గొడవలు అవుతున్నాయన్నారు. గొడవలకు కారణమవుతున్న వారు అధికారుల అండతో రెచ్చిపోతున్నారని తెలిపారు. గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. గిరిజనులకు రక్షణ కల్పించి అధికార పార్టీని అడ్డుపెట్టుకుని దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలన్నారు. గిరిజనులపై తరచు దాడులు చేస్తున్న వారిపై కఠిన చట్టాలు పెట్టాలన్నారు. బెయిల్ రాకుండా సిడి ఫైల్‌ని పోలీసులు పంపించలేదని ఆర్డీవోకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆయన ఈ విషయాన్ని ఎస్పీకి విన్నవించాలని చెప్పారన్నారు. తాళ్ళపాళెం దళిత మహిళలకు ఎల్‌పిసి కింద భూములు వున్నాయని ఈ విషయాన్ని కలెక్టర్‌కు తెలియజే స్తామని ఆర్డీవోకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం ప్రసన్నమ్మ, బుక్కి నాయకమ్మ, శ్రీనునాయక్, ప్రసాద్ నాయక్, మద్దెల లలితమ్మ, జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, సుశీ లమ్మ, వందలాది మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒక్కటే



**కావలి, నవంబరు 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఒక్కటేనని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలే పాటి సుబ్బానాయుడు, జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్ చార్జ్ అళహరి సుధాకర్‌లు తెలి పారు.కావలి నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో బు ధవారం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరి గింది. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న ఇరు పార్టీల వారు ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో మాలేపాటి, సుధాకర్‌లు మాట్లాడారు. ఇరు పార్టీల నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో వుంటామన్నారు. ఎన్నికల వ్యవస్థ పూర్తిగా మారిపోవడంతో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వుండాలన్నారు. అన్నదమ్ములా పనిచేసి కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాను కలిసి ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ టిడిపి పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకులు, యువత కలిసి పని చేసి జగన్మోహన్‌రెడ్డి అరాచక,దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాలని పిలుపునిచ్చారు. త్వరలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.ఇరు పార్టీల నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ఆదేశానుసారం ఒక ప్రక్రియ ప్రకారం కార్యక్రమాలు చేపడతామన్నారుతెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నగదు జమ



**సైదాపురం, నవంబర్ 15, ప్రభాత వార్త** మండలంలో ఉన్న రైతులకు పీఎం కిసాన్‌కు సంబంధించి ఐదో సంవత్సరం రెండో విడతగా ఒక కోటి 34లక్షల 80వేల రూపాయలు వారి అకౌంట్లో జమ కావడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని 6740మంది రైతులకు రూ.2వేలు చొప్పున పీఎం కిసా న్ నగదును పెట్టుబడి సాయం కింద వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అంది స్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకులు మదన్, జీవన్ తదితరులు ఉన్నారు.

## ఆదరణ కేంద్రంలో అన్నదానం

**బిట్రగుంట, నవంబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కోవూరుపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావుతో పాటు చెరుకూరి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువత తరచుగా గ్రంథాలయాలను సందర్శించాలి



**కావలి రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త** సమాజంలో విద్యార్థులు, యువత తరచుగా గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కావలి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు సి.హెచ్.నాగరాజు తెలిపారు. 56వ గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకొని బుధవారం కావలి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ఎస్. సునీత ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న నాగరాజు పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిధులు అని ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం ద్వారా సామాజిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ఎందరో మేధావులుగా ఎదిగి దేశానికి, సమాజానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఉదాహరణకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కారల్ మార్క్స్ ప్రపంచ మేధావులుగా ఎదిగారని తెలిపారు. గ్రంథాలయాధికారిణి సునీత మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రంథాలయాలను సందర్శించి అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యవసాయాధికారి నాగభూషణం, విశ్వోదయ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు జగన్నాథం, గ్రంథాలయ సిబ్బంది డి.ఈశ్వరయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మున్వర్ భాషాపై హత్యాయత్నానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త** మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మున్వర్ భాషాపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ జియా ఉల్ హక్ డిమాండ్ చేశారు. మున్వర్ భాషాపై అకారణంగా హత్యాయత్నానికి పాల్పడ్డ కిషోర్‌రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులోని జిల్లా కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ముస్లిం సమాజానికి అండగా నిలిచి మున్వర్ భాషాపై కిషోర్‌రెడ్డి అనే వ్యక్తి హత్యాయత్నం చేయడం ఆటవిక చర్య అని పేర్కొన్నారు. ఈ సంఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమని, ఈ ఘటన వెనుక ఎవరున్నారో బహి ర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం కిషోర్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయా లని, లేని పక్షంలో ముస్లిం సంఘాలు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాబీర్ ఖాన్, అల్లాద్దీన్, యునుస్, ముజీబ్, హఫీజ్, గఫూర్, సిరాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సీఐను అభినందించిన వైసీపీ నేతలు



**కోవూరు, నవంబరు 15 ప్రభాతవార్త** : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి. వెంకటేశ్వరరావును సోమవారం మాజీ సీడీసీ చైర్మన్, మండల వైసీపీ కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, విడవలూరు మాజీ ఎంపీపీ ఒగు నాగేశ్వరరావు, తదితరులు శాలువా, పూలమొక్క, స్వీట్లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున, వైసీసీ సీనియర్ నాయకులు అల్లం రాజా, జానా గౌడ్, తిరుపతిరెడ్డి, రవి, సందీప్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సూచన మేరకే విద్యుత్ బిల్లుల పెంపు



**కోవూరు, నవంబరు 15 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకే బిల్లులు పెంచడం జరుగుతుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల ప్రత్యేక పరిష్కార వేదికలో బుధవారం ఆయన నిత్యం విద్యుత్ బిల్లుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వేదిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఈ పరిష్కార వేదికలో విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన తేలికపాటి సమస్యలే పరిష్కరిస్తారే తప్ప అధిక బిల్లులు, అధిక చార్జీలు వంటి వాటిపై ఎటువంటి స్పందన లేదన్నారు. ఏమైనా ఉంటే న్యాయస్థానానికి వెళ్లమని సూచిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాల రవి, నాటక రాణి వెంకట్, సాధిక్, టవికుమార్, శ్రీనివాసులు, రవిచంద్ర, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు




**కోవూరు, నవంబరు15 ప్రభాతవార్త** : అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి పరిరక్షించే ప్రదేశాన్ని గ్రంథాలయాలు అంటారని, ఈ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా నేటికీ చెక్కు చెదరని ఆదరణతో విలసిల్లుతూన్నయనివైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. కోవూరు మండలం నేతాజీ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన బాండాగారాలుగా పేరు పొందిన ఈ గ్రంథాలయాల్లో భవితకు విద్యార్థులు బంగారుబాటలు వేసుకోవచ్చన్నారు. పుస్తకాలను చదివి వాటిని ఆకళింపు చేసుకుని విజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అన్నారు. ఎంతటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా పుస్తకం యొక్క ప్రాధాన్యత తగ్గలేదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వతృత్వ , క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, గ్రంథాలయ అధికారి డాక్టర్ ఎన్. ప్రభాకం, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. ,

## క్రైస్తవుల సమాధుల జోలికి వస్తే ఊరుకోము



**ఉదయగిరి, నవంబర్15, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ఏబిఎమ్ కాంపౌండ్‌లో గల సర్వే 1295లో గల మూడు ఎకరాల భూమిని అప్పటి బ్రిటీష్‌వారు చర్చికి ఇవ్వడం జరిగింది. ఆ చర్చి ఆవరణంలో గల భూమిని స్థానిక క్రైస్తవ సోదరులు ప్రార్థనా అవసరాలకు వాడుకుంటూ అందులోని మిగులు భూమిలో వారి స్మశానవాటికను ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఈ మధ్య కాలంలో దుత్తలూరు నుండి ఉదయగిరి మీదుగా సీతారమపురం వరకు ఏర్పాటు చేస్తున్న హైవే రహదారి కోసమని ప్లాన్ దాఖలులో భాగంగా స్మశానం మీదుగా రహదారి వెళ్తుండటంతో దాదాపుగా 60సమాదులు తొలగించడానికి రహదారి అధికారులు సన్నాహాలు చేశారు. ఈ విషయం తెలిసిన ఉదయగిరి ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీరు జాషువా, బెజవాడ బాలగురవయ్య ఆధ్వర్యంలో చర్చికి సంబంధించిన వారిని తీసుకుని ఉదయగిరి తహశీల్దార్ తానా శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాషువా మాట్లాడుతూ హైవే అధికారులు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే స్మశానాన్ని తొలగించే కార్యక్రమం చేయడం దారుణమని తెలిపారు. అన్ని హకులు కలగి గత 150సంవత్సరాల నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిలో స్మశానం ఏర్పాటు చేసుకున్న క్రైస్తవ సోధరులకు అన్యాయం జరిగితో ఊరుకోబోమని హెచ్చరించారు. వెంటనే హైవే అధికారులు స్పందించి తగిన ప్రత్యామ్నాయ మార్గాలను చూడానలి లేకపోతే ఆందోళనఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బకీర్ జాషువాతో పాటు ఆనందరావు, ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి శ్రీను, విశ్రాంత ఉద్యోగి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష సమావేశం



**ఉదయగిరి, నవంబర్15, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్‌వో రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ఓటర్లు ప్రతి ఒక్కరూ చేర్పులు, మార్పులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయపార్టీల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహశీల్దార్లు, డిఎల్‌ఓలు, డిప్యూటీ తహశీల్దార్లు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు జారీ




**ఉదయగిరి, నవంబర్15, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయానికి ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు చేరాయని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 12సచివాలయాలకు సంబంధించిన ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు వచ్చాయని, వాటిని సచివాలయ సిబ్బంది ద్వారా కానీ, వాలంటీర్ల ద్వారా కానీ లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపా రు. ప్రధా న మంత్రి నరేంద్ర మోధీ రాష్ట్ర ప్రభుత్వం సహకా రం తో ప్రతి ఒక్క పేదవారికి 5లక్షల లోపు ఉచిత వైద్యం అందించేందుకు ఈ కార్డులను వినియోగించు కోవడానికి అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులలో ఈ కార్డును చూపించి తమకు నచ్చిన ఆసు పత్రిలో వైద్యం ఉచితంగా పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మల్లికార్జున, పంచాయతీ సెక్రటరీ, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా 148వ జయంతి

**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా 148వ జయంతిని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చచ్చల ప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, బైరి శ్రీనివాసులు పాల్గొని భిర్సా ముండా చిత్రపటానికి పూలలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఉలీహతు గ్రామంలో బిర్సా ముండా జన్మించాడన్నారు. ఆయన 7వ తరగతి చదువుతున్న సమయంలో, 15 ఏళ్ళ వయస్సులోనే 1890లో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ముండా భారీ యుద్ధం చేశాడన్నారు. అటవీ హక్కులపై ఆంగ్లేయులకు చుక్కలు చూపించిన ఆదివాసీ యోధుడు ముందాని కొనియాడారు. ముండా తక్కువ కాలమే జీవించినా పదికాలాలపాటు గుర్తు పెట్టుకునేలా గిరిజనుల హక్కుల కోసం వారిని చైతన్యవంతం చేసి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా మారాడన్నారు. ఆయనను 1900వ ఏడాదిలో జంకోపాయి అటవీ ప్రాంతంలో అరెస్టు చేసి రాంచీ జైలుకు తరలించారన్నారు. ఆ తరువాత ఆయనపై బ్రిటీష్ వారు విషప్రయోగం చేసి చంపేసి కలరాతో చనిపోయాడని ప్రచారం చేశారన్నారు. ఇప్పటికీ ఆయనను ఝార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిస్సా రాష్ట్రాల్లో ఆదివాసీలు భగవాన్ భీర్సా ముండాగా పూజిస్తున్నారని తెలిపారు. అంతటి గిరిజన నాయకుడి ఫోటో లోక్‌సభ సెంట్రల్ హాలులో ఏర్పాటుచేసిన దేశప్రధాని నరేంద్రమోదీకి వారు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసన్నలక్ష్మి, కురుసా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి నగరపాలక పంచాయితీ సాధరణ సమావేశం



**బుచ్చి నవంబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ సాధరణ సమావేశం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 58 అజెండాలను ప్రవేశపెట్టగా అందులో 3 అంశాలను తిరస్కరించడం జరిగింది. మిగిలిన అజెండాలను ఆమోదించారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు పాల్గోన్నారు.

## బుచ్చి షాదిమంజిల్‌కి 10 లక్షలు మంజూరు



**బుచ్చి నవంబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని 12 వవార్డు పరిధిలోని షాదిమంజిల్‌కి 10 లక్షలు మంజూరు అయినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపి నిధుల కింద షాది మంజిల్‌కి బీదమస్తాన్‌రావునిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా 12 వవార్డు కౌన్సిలర్ యానాదిరెడ్డి నేతృతంలో మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా ( చాందినీ), కౌన్సిలర్ రహమత్‌భాషా, బషీర్, తదితరులు ఆర్డర్ కాగితాన్ని తీసుకున్నారు.

## మున్వర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, సాబిర్‌ఖాన్



**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, మైనార్టీ నాయకుడు మున్వర్‌ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్‌లు బుధవారం నగరంలోని చిన్నబజారులో ఉన్న ఆయన నివాసంలో పరామర్శిం చారు. ఆయనను ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారితోపాటు సునీల్‌రెడ్డి ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికసంఘం కన్వీనర్, కోకన్వీనర్ల నియామకం



**నెల్లూరు నవంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా పిడూరు పెంచలయ్య, కో కన్వీనర్‌గా గడ్డమడుగు రమేష్‌లను నియమిస్తూ బుధవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి వారికి నియామకపు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పదవిని బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం వారికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రబోలు రాజేష్, మొగరాల సురేష్, యాకసిరి ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కావలికి చెందిన నాగకిషోర్‌కు డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త** కావలికి చెందిన పరిశోధన విద్యార్థి ఎస్.నాగకిషోర్ డాక్టరేట్ అందుకున్నారు. జెఎన్టీ యూనివర్శిటీ అనంతపురంలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్.దేవకుమార్, ప్రొఫెసర్ టి.వెంకటేశ్వరరావుల పర్యవేక్షణలో నాగకిషోర్ డాక్టరేట్ అందుకున్నారు. నాగ కిషోర్ తన పరిశోధనలో భారతదేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలకు సిఎఫ్‌బిసి టెక్నాలజీ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ 210 మెగావాట్ సిఎఫ్‌బిసి బాయిలర్ యొక్క డిజైన్ మోడల్‌ను అభివృద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగకిషోర్ మాట్లాడుతూ తాను అభివృద్ధి చేసిన డిజైన్ మోడల్ కోసం సొంతంగా ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంని రూపొం దించడం జరిగిందని తెలిపారు. ఈ సాఫ్ట్‌వైర్ ప్రోగ్రాం ద్వారా అన్ని రకాల వాణిజ్యపరమైన బొగ్గు ఆధారిత సిఎఫ్‌బిసి బాయిలర్ డిజైన్ మోడల్స్‌ను అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. తన పరిశోధనను, పరిశోధన పత్రాలను, ఐఐటి బొంబాయి, ఐఐటి మద్రాస్, ఎన్ఐటి కాలికట్ లాంటి ప్రముఖ విద్యాసంస్థలలో జరిగిన పరిశోధనా పత్రాలను ప్రదర్శనలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తన పరిశోధనా పత్రాలు ప్రముఖ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయని తెలిపారు. ఈ పరిశోధనకు ఎంతగానో సహకరించిన తన గురువులైన జెఎన్‌టియు అనంతపురంకు చెందిన ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్.దేవకుమార్‌కు, కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ టి.వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జెఎన్‌టియు అనంతపురం మెకానికల్ విభాగంలోని అధ్యాపక, అధాప్యకేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నాగకిషోర్ హైదరాబాద్‌లోని అనురాగ్‌యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

## రైతులకు సాగునీరందించకపోతే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదు




**కావలి, నవంబరు 15 ప్రభాతవార్త** జిల్లాలోని రైతులకు సాగునీరు అందించకపోతే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరామలు హెచ్చరించారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాలు లేక రైతాంగం అల్లాడిపోతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన నీటి సంఘ సమావేశంలో జిల్లా కలెక్టర్, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన పెన్నా డెల్టా ప్రాంతంలో రెండు లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తీర్మానించడం శోచనీయమన్నారు. మిగతా ప్రాంతాలు, మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కందుకూరు పరిస్థితి ఏమిటని ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా డెల్టా ప్రాంతాలైన దగదర్తి, అల్లూరుకు నీరు ఇస్తే సరిపోతుందని చెప్పడం దారుణమన్నారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం, కావలి రూరల్ మండలం రైతులకు ఎమ్మెల్యే ఏమి సమాధానం చెబుతారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. మిగతా ప్రాంతాల్లో కూడా వైసిపికి సంబంధించిన రైతాంగం వుందని వారిని దృష్టిలో పెట్టుకుని అయినా రైతులకు నీరు అందించే విధంగా ఎమ్మెల్యేలు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయకపోతే జరగనున్న ఎన్నికలలో మీకు ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు అల్లాడిపోతుంటే కరవు మండలాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేయడం బాధాకరమన్నారు. ఈ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించలేదన్నారు. గత 14 నెలలుగా ఇరిగేషన్ కాలువలపై వున్న లస్కర్లకు కూడా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సోమశిల జలాశయంలో వున్న నీటిని అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 20,21 తేదిలలో విజయవాడ ధర్నాచౌక్‌లో భారత కమ్యూనిస్టు పార్టీల తరపున రైతాంగం పక్షాన పోరాడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే రాష్ట్రానికి ఉజ్వల భవష్యత్తు



**వరికుంటపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనీ, ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, సొసైటి అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులులు అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో సర్పంచ్ మేడిద నారాయణమ్మ అధ్యక్షతన ఎపికి జగనే ఎందుకుకావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయంలో ముందుగా వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే జగన్ అనే రీతీలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానిది అని కొనియాడారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల వద్ద వైస్సార్ విగ్రహం వద్ద వైకాపా జెండాను ఎగురవేసి, నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రజలు పండుగ వాతావరణంలో, ఎంతో ఉత్సాహంగా మళ్ళీ జగనే కావాలంటూ సంబరాలు జరుపుకుంటున్నారుఅనీ, ఆనాడు మహానీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందగా , నేడు తండ్రికి తగ్గ తనయుడుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కళ్ళ ల్లో ఆనందం కలిగేలా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం పరితపిస్తూ ప్రతి కార్యక్రమములో, పదవుల్లో సముచితస్థానం కల్పించిన నేత జగనన్న అని ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమములో మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష, ఈఓఆర్డి సికిందర్, పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరి, ఎంఎల్‌ఓ నారాయణరాజు, నాయకులు గుమ్మళ్ళ రమేష్, షేక్ రసూల్, కుందూరు కొండయ్య, మధుషాధన్‌రావు, చెన్నకేశవులు, పి.మల్లికార్జున, బంగారుబాబు, వెంకటరత్నంమహిళ నాయకురాలు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

